
మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :240 మంగళవారం జూన్ 23 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్రభుత్వం చెప్పిందే పన్ను మాకు దాంతో పని లేదు

# మారేటే తుది రేటు అంటున్న ట్రైనింగ్ రిజిస్ట్రార్

- జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయండ అవినీతికి అడ్డాగా!
- అక్రమాల మాఫియాను నడిపిస్తున్న కార్యాలయం ప్రజల ఆగ్రహం.. !
- అమ్యామ్యాల మత్తులో కురుకుపోయిన జనగామ జిల్లా ట్రైనింగ్ రిజిస్ట్రార్




జనగామ జిల్లా జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతికి రెచ్చిపోతున్నట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.?రియల్ ఎస్టేట్ భూములను ఆసరాగా చేసుకుని, జిల్లా ట్రైనింగ్ రిజిస్ట్రార్ తన కార్యాలయ సిబ్బంది కలిసి అక్రమ వసూళ్ల రాజ్యం నడుపుతున్నారని బాధితులు మండిపడుతున్నారు ?డాక్యుమెంట్ చూడక ముందే ప్రశ్న ఒకటే:లి మీరు కస్టమరా లేక ఏజెంటా అనేది నాకు ముఖ్యం ట్రైనింగ్ రిజిస్ట్రార్ ?సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంటుతో పనిలేదు. డాక్యుమెంట్ తెచ్చింది కస్టమర్ లేక ఏజెంట్ అనే ప్రాధాన్యతగా రిజిస్ట్రార్ పని చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి..ఎవరు డాక్యుమెంట్ తెచ్చారన్న దాని ఆధారంగా ఫైల్ స్పీడ్ పెంచు గా నిర్ణయం. ఏజెంట్ చేతిలో ఉంటే వేగంగా పని అమలుసాధారణ పౌరుడు చేతిలో ఉంటే ఆలస్యం, అడ్డంకులు.ప్రతి ఫైల్ పైన నోట్ల కట్టని బట్టి ప్రాధాన్యత పెరగడం, తగ్గడం నిత్యకృత్యంగా మారిందని వాదనలు వినిపిస్తున్నాయి. ?



(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాడాక్యుమెంట్స్ కూడా ఏజెంట్ చేతే సృష్టించే పరిస్థితి ?సాధారణంగా ప్రజలు తెచ్చే డాక్యుమెంట్స్‌లో చిన్న తప్పులు ఉన్నా మార్గనిర్దేశం చేయాల్సిన




చోట జిల్లా ట్రైనింగ్ రిజిస్ట్రార్ ఏజెంట్ దగ్గరికి వెళ్లండిడ మా వాళ్లదగ్గరే చేయించండి"అంటూ ప్రజలను ఏజెంట్ల దగ్గరికే నెట్టేస్తున్నారని సమాచారం. ?తప్పుల డాక్యుమెంట్లను కూడా ఏజెంట్లే "సెట్" చేసి తీసుకువస్తున్నారని, ఈ మొత్తం వ్యవహారంలో భారీ నోట్ల రవాణా జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల మొద్దు నిద్ర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అవకతవకలు అక్రమాలకు ఉన్నతాధికారులు ఉదాశీన వైఖరి కారణమని బహిరంగంగా ఆరోపణ వినిపిస్తు న్నాయి !ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.!వారు నిద్ర మత్తు కారణంగానే కార్యాలయం సిబ్బంది ఇష్టాను సారంగ వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పి స్తున్నాయి..జిల్లా ట్రైనింగ్ రిజిస్ట్రార్ చెప్పిందే చట్టం"రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఫీజులు ప్రభుత్వ నియమాలే ఉన్నా స్థానికంగా మాత్రం రిజిస్ట్రార్ తానే రూల్స్, తానే రేట్స్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.!ప్రభుత్వం చెప్పిందే పన్నుడ మాకు దానితో పని లేదు! మా రేటే తుది రేటు!"అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడలేని అవినీతి నిరోధక శాఖ అధికారులు విజిలెన్స్ ఈ కార్యాలయం పై నిఘాను వహించాలని కోరుతున్న జనగామ జిల్లా ప్రజలు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనముతో మీ
మా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



# మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :240 మంగళవారం జూన్ 23 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH




## మొహర్రం ఏర్పాట్లపై కవిత విమర్శలు

- బీబీకా ఆలంను సందర్శించిన కవిత
- అషుర్ ఖానాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్
- మైనార్టీ సంక్షేమ నిధులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కవిత

2

# రైతన్నపై పెరుగుతున్న భారం...



- పెట్టుబడులు పెరుగుతున్నా తగ్గుతున్న లాభాలు
- ఎరువులు, కూలీల ఖర్చులతో ఇబ్బందులు
- గిట్టుబాటు ధరల కోసం రైతుల ఎదురుచూపులు

జూన్ 22 (మనప్రజాప్రతినిధి): దేశ వ్యవసాయ రంగం ప్రస్తుతం పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలతో సవాళ్లను ఎదుర్కొంటోంది. పంట సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, కూలీల ఖర్చులు గణనీయంగా పెరగడంతో రైతులపై ఆర్థిక భారం అధికమవుతోంది. ఒకప్పుడు తక్కువ పెట్టుబడితో సాగు చేసిన రైతులు ఇప్పుడు ఎకరాకు వేల రూపాయలు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. పంటల దిగుబడి బాగున్నా మార్కెట్లో సరైన ధరలు లభించకపోవడంతో రైతుల ఆదాయం ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. వ్యవసాయ కూలీల కొరత కూడా రైతులకు మరో

2

## డీటీఓ వెంకన్న మృతిపై... సీఎం దిగ్భ్రాంతి


- సమగ్ర విచారణకు ఆదేశాలు
- వెంటనే నివేదిక ఇవ్వాలని సూచన
- కుటుంబానికి అండగా ఉంటామని హామీ



2

## అర్జీల పరిష్కారంలో మానవీయ దృక్పథం అవసరం

- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచన
- వివిధ శాఖల పనితీరుపై సమీక్ష




అమరావతి, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులను మానవీయ కోణంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సేవలందించే ప్రతి ఉద్యోగి, అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సోమవారం వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజా సేవల అమలు, ఫిర్యాదుల పరిష్కారం, పరిపాలనా వ్యవస్థ

2

## రాజ్యాధికార సమరభేరికి సన్నాహాలు

- టీఆర్పీ నాయకులతో తీన్మార్ మల్లన్న భేటీ
- భువనగిరి సభ విజయవంతంపై దిశానిర్దేశం
- 16 మండలాల అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత



హైదరాబాద్, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ నాయకులతో హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. జిల్లా అధ్యక్షుడు కొమ్మరిశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని 16 మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలై 5న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న “రాజ్యాధికార సమరభేరి“ సభ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, జనసమీకరణ, ప్రచార కార్యక్రమాలు, నిర్వహణ ఏర్పాట్లపై నాయకులకు తీన్మార్ మల్లన్న దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ విస్తరణకు ఇలాంటి సభలు కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేసి సభ విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై కూడా సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని నాయకులకు సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసల ప్రసన్న కుమారి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నరసయ్య గౌడ్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. జూలై 5న జరిగే రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## రామాలయ నిధుల కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

- అత్యవసర విచారణకు నిరాకరణ
- పెండింగ్ కేసుల భారం ప్రస్తావించిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి



లక్నో, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): అయోధ్య రామాలయ నిర్మాణం కోసం సేకరించిన నిధుల దుర్వినియోగంపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ అంశంపై వెంటనే విచారణ చేపట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు కనిపించడం లేదని పేర్కొంది. జస్టిస్ పంకజ్ భాటియా, జస్టిస్ అమితాబ్ కుమారి రాయ్‌లతో కూడిన ధర్మాసనం కోర్టులపై ఉన్న కేసుల భారాన్ని ప్రస్తావించింది. లక్నో బెంచ్ ముందు ఇప్పటికే పెద్ద సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వదిలిపెట్టి ఈ పిటిషన్‌ను ముందుగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. కొత్తగా నమోదైన కేసుల్లో ఈ పిటిషన్‌కు 393వ సీరియల్ నంబర్ కేటాయించబడినట్లు కోర్టు పేర్కొంది. వందలాది కేసులు విచారణ కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో సాధారణ ప్రక్రియ ప్రకారమే ఈ వ్యవహారాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపింది. అయోధ్య రామాలయ నిర్మాణ నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తు చేపట్టినట్లు ధర్మాసనం గుర్తు చేసింది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న సమయంలో కోర్టు ప్రత్యేక జోక్యం అవసరం లేదని వ్యాఖ్యానించింది. ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని మోహిత్ అశోక్ దాఖలు చేశారు. రామాలయ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా సేకరించిన విరాళాల వినియోగంపై స్వతంత్ర విచారణ జరపాలని, అలాగే నిధుల లావాదేవీలను భారత నియంత్రణ, లెక్కల పరిశీలన సంస్థ ద్వారా ఆడిట్ చేయించాలని ఆయన కోర్టును కోరారు. అయితే ఈ అంశంలో తక్షణ విచారణకు తగిన అత్యవసర పరిస్థితులు లేవని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, కోర్టు ముందు ఉన్న పెండింగ్ కేసుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని సాధారణ క్రమంలోనే పిటిషన్ విచారణ కొనసాగుతుందని ధర్మాసనం వెల్లడించింది.

# రైతన్నపై పెరుగుతున్న భారం...

మెదటి పేజీ తరువాయి



సమస్యగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి యువత ఇతర రంగాల వైపు మళ్లుతుండటంతో వ్యవసాయ పనులకు కూలీలు దొరకడం కష్టమవుతోంది. దీంతో కూలీ రేట్లు భారీగా పెరిగాయి. నాట్లు, కలుపు, కోత పనులకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. చిన్న, సన్నకారు రైతులు ఈ భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ యాంత్రీ కరణ కొంత ఉపశమనం కల్పిస్తున్నప్పటికీ అన్ని ప్రాంతాల్లో అది అందుబాటులో లేదు.వాతావరణ పరిస్థితులు కూడా రైతులను కలవరపెడుతున్నాయి. అకాల వర్షాలు, ఎండలు, పిడుగులు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు దెబ్బతింటే రైతులు అప్పుల పాలవుతున్నారు. పంటల బీమా పథకాలు ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు అందరికీ సకాలంలో చేరడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రకృతి సహకరించకపోతే రైతు పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడం రైతుల ప్రధాన ఆందోళనగా మారింది. ఉత్పత్తి వ్యయాలు పెరిగినా పంటలకు తగిన ధరలు లభించడం లేదు. మధ్యవర్తుల ఆధిపత్యం, నిల్వ సదుపాయాల కొరత, ధరల హెచ్చుతగ్గులు రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతున్నాయి. పంట పండిన సమయంలో ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టాల్లోనే పంటలను విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల వ్యవసాయం పట్ల యువతలో ఆసక్తి కూడా తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు.దేశ ఆహార భద్రతకు రైతన్నే ప్రధాన ఆధారం. అలాంటి రైతు ఆర్థికంగా బలంగా ఉంటేనే వ్యవసాయ రంగం నిలదొక్కుకుంటుంది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలను తగ్గించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతికత, యాంత్రీకరణ, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో రుణాలు, మార్కెట్ సదుపాయాలు అందుబాటులోకి వస్తే రైతుల పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందనే విషయాన్ని గుర్తించి వ్యవసాయ రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# మొహర్రం ఏర్పాట్లపై కవిత విమర్శలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డబీర్‌పురా మొహర్రం సంతాప దినాల్లో భాగంగా దారుల్ షిఫాలోని బీబీకా ఆలంను సందర్శించారు. ఈ సందర్భంగా మొహర్రం ఏర్పాట్లు, మైనార్టీ సంక్షేమ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మొహర్రం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత ఆరోపించారు. అషుర్ ఖానాల నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. మొహర్రం అనగానే హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కర్బాలా యుద్ధంలో చేసిన త్యాగం గుర్తుకు వస్తుందని కవిత అన్నారు. మానవీయ విలువలు, సత్యం కోసం ఆయన చేసిన త్యాగం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణలో నిజాం కాలం నుంచి అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకునే సంప్రదాయం కొనసాగుతోందని తెలిపారు. సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.బీబీకా ఆలం ఊరేగింపులో ఏనుగు ప్రత్యేక ఆకర్షణగా ఉండేదని గుర్తుచేసిన కవిత, సంప్రదాయాలను పరిరక్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనార్టీల సంక్షేమానికి కేటాయించిన నిధులు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఆరోపించిన కవిత, పెండింగ్‌లో ఉన్న మైనార్టీ సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ వర్గాల అభివృద్ధికి కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# డీటీఓ వెంకన్న మృతిపై సీఎం దిగ్భ్రాంతి

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): భూపాలపల్లిలో విధి నిర్వహణలో ఉన్న జిల్లా రవాణా అధికారి ఎం. వెంకన్న మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరమని పేర్కొంటూ వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సంఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. విచారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి వెంటనే నివేదిక సమర్పించాలని రవాణా శాఖ జాయింట్ కమిషనర్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో జరిగిన ఈ ఘటన ప్రభుత్వాన్ని కలచివేసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసే ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఘటనపై పూర్తి నివేదిక అందిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఘటన పట్ల రవాణా శాఖ అధికారులు, ఉద్యోగుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# అర్జీల పరిష్కారంలో మానవీయ దృక్పథం అవసరం

మెదటి పేజీ తరువాయి



పనితీరుపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కేవలం పరిపాలనా అంశాలుగా కాకుండా మానవీయ కోణంలో చూడాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి పౌరుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సీఎం కోరారు. ప్రజలతో సమర్థవంతంగా సంభాషించడం, సమస్యలను ఓర్పుతో వినడం, త్వరితగతిన స్పందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనం పెంపొందించి మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సమావేశంలో పేర్కొన్నారు.

# యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగామ్ నిర్వహించిన ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జూన్ 22: మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేగుంటలోని గీత పాఠశాలలో విద్యార్థులకు 'యాంటీ డ్రగ్ అవేర్నెస్' అవగాహన కార్యక్రమాన్ని. స్థానిక ఎస్సై జి. చైతన్య కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాల పై విద్యార్థులకు పోస్టర్లు, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించరు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరూ 'యాంటీ డ్రగ్ సోల్జర్'గా మారి డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ సమాచారం తెలిస్తే భయపడకుండా ఈగిల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా,వాట్సాప్ నెంబర్ 8712671111 కి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# యూట్యూబర్ వీసా కేసులో పురోగతి

## - ఇబ్రహీంపట్నం పోలీసుల విచారణ కొనసాగింపు
## - విచారణకు హాజరైన మోహనరావు
## - వీసా మోసంపై ఇప్పటికే కేసు నమోదు



రంగారెడ్డి, జూన్ 22 (మనప్రజాప్రతినిధి): యూట్యూబర్ నందూస్ వరల్డ్‌కు సంబంధించిన వీసా అక్రమాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే నమోదైన ఆరోపణల నేపథ్యంలో మధుకర్ తండ్రి మోహనరావు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు.వీసా మోసానికి సంబంధించి గతంలో క్రాంతి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మధుకర్, నందు, మధుకర్ తండ్రి మోహనరావులను నిందితులుగా చేర్చినట్లు సమాచారం. కేసుకు సంబంధించిన అంశాలపై పూర్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలో మోహనరావును స్టేషన్‌కు పిలిపించి పలు అంశాలపై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.వీసాల పేరుతో మోసం జరిగిందనే ఆరోపణలపై ఇప్పటికే పలు ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. బాధితుల వాంగ్మూలాలు, ఆర్థిక లావాదేవీల వివరాలు, సంబంధిత పత్రాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసిన నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో మోహనరావు విచారణ కొనసాగుతోంది. కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశం లేదని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.



# బొమ్మబొరుసు పై టాస్క్ ఫోర్స్ పోలీస్ దాడి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా నార్సింగి /చేగుంట జూన్ 22:నర్సింగి మండలం నర్సంపల్లి గ్రామ శివారులో బొమ్మబొరుసు జూదం నిర్వహిస్తున్నారన్న, విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.అరెస్టు చేసిన వారిలో కుమ్మరి లింగం, శ్రీరామ్ సతీష్, పెంజర్ల రాజేందర్, దేవసోత్ దశరథ్, చాకలి వెంకటేష్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.20,796 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నవీన్ రెడ్డి, గుగులోత్ రాజ్ నాయక్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట, బొమ్మబొరుసు, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# చెరువులో పడి ఇద్దరు మృతి



మనప్రజాప్రతినిధి//అక్బుర్ పేట భూంపల్లి మండల్: సిద్దిపేట జిల్లా అక్బుర్ పేట భూంపల్లి మండల పరిధిలోని జంగాపల్లి గ్రామంలో విషాదం ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు అబ్బాయిలు మృతి వివరాల్లోకి వెళితే పశువుల పేడ కోసం వెళ్లి గుంతలో పడి ఈత రాకపోవడంతో మృతి చెందారు. కోటే స్వామి కుమారుడు వివేక్ (10) బోయ భాస్కర్ కుమారుడు మనిశ్వర్(11)ఇద్దరు అబ్బాయిలు మృతి. తధానంతరం అక్బుర్ పేట్ భూంపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి




**-రూరల్ ఎస్ఐ డి.నవత.**
**-వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించిన రూరల్ పోలీసులు ఎస్ఐ డి.నవత ఈగల్ ఫోర్స్ తెలంగాణ పోర్టల్‌కు ఏడాది పూర్తి సందర్భంగా అవగాహన కార్యక్రమం**
**- ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచన..**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేటనియోజకవర్గం. జూన్22 :సిద్దిపేట రూరల్ మండల పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్ఐ డి. నవత తమ విధుల్లో భాగంగా ఇర్కోడ్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి. నవత మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ బంగారు భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి. నవత మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ బంగారు భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈగల్ ఫోర్స్ తెలంగాణ పోర్టల్ నేటితో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు సైబర్ నేరాల నివారణకు ఈ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు, ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్లు, పాస్‌వర్డు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం లేదా ఇతర అక్రమకార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 కు ఫిర్యాదు చేయాలని, అలాగే ఈగల్ ఫోర్స్ తెలంగాణ పోర్టల్ లేదా వాట్సాప్ గ్రూప్ 8712671111 ద్వారా ఫోటోలు, సందేశాలు పంపి పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, సందేశాలకు స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్కోడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి పౌరుడు సైనికుడిగా మారాలి


మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. యాంటీ డ్రగ్ సోల్జర్ (ఆంటీ డ్రగ్స్ షోల్జర్ ) నమోదు ప్రక్రియను, డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ.సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి, అందరూ భాగస్వామ్యం కావాలి.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు ఒక సైనికుడిగా నిలబడి పోరాడాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఈగల్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "యాంటీ డ్రగ్ సోల్జర్" (ఆంటీ డ్రగ్ షోల్జర్ ) పౌరుల నమోదు ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ప్రతి పౌరుడు, యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు

# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలన్న, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (106) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహార్ నగర్ అంబేద్కర్ నగర్ లోని ఫ్లవర్ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తరాఖండ్, రిషికేష్ లో గల రుద్ర యోగ్ పీట్ లో హఠ యోగ, అష్టాంగ యోగ విద్యలో శిక్షణ పొందిన ప్రముఖ యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో పిల్లలు పెద్దలు రాజకీయ ప్రముఖులు చక్కటి ఆసనాలు,సూర్య నమస్కారాలు చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శంకరాచారి చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న ఈ కాలంలో పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని సూచించారు. యోగ విద్యను అందరికీ అందించాలనే సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. హఠ యోగ ఆశ్రమానికి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయింప చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహనగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి సదానందం, జవహార్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, జవహార్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, బిజెపి పార్టీ అధ్యక్షులు కమల్ చారి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషవోని కొండల ముదిరాజ్, బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, మాజీ కార్పొరేటర్ కుతాడి సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీను, మహనీయుల కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు, ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ యాదవ్, స్కూలు విద్యార్థుల తోపాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం పేద ప్రజల సేవకే మా ప్రాధాన్యత



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని జవహార్ నగర్ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ, బాలాజీ నగర్‌లో లవ్ అండ్ లైట్ కేరింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం ఫ్రీ మెడికల్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఈశిబిరాన్నినిర్వహించారు. పేద ప్రజల కోసమే ఈ శిబిరం ట్రస్ట్ అధినేత శ్యామల ఈ సందర్భంగా లవ్ అండ్ లైట్ కేరింగ్ ట్రస్ట్ అధినేత శ్యామల మాట్లాడుతూ బాలాజీ నగర్ పరిసర ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు చేరువ చేయాలనే ఉద్దేశంతోనే తమ ట్రస్ట్ ద్వారా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థిక స్తోమత లేక ఎంతో మంది పేద ప్రజలు వైద్యానికి దూరమవుతున్నారు. అలాంటి వారికి అందుబాటులో ఉంటూ, మా ట్రస్టు ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటాం ఈ సందర్భంగా తెలియజేశారు శ్యామల, లవ్ అండ్ లైట్ కేరింగ్ ట్రస్ట్ అధినేత తరలివచ్చిన స్థానిక ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య బృందం పాల్గొని స్థానికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో కుతాడి దేవేందర్, పాస్టర్ ప్రభుదాస్, ఆసుపత్రి సిబ్బందితో పాటు స్థానిక కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. తమ ప్రాంతంలో ఇలాంటి ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు లవ్ అండ్ లైట్ కేరింగ్ ట్రస్ట్ నిర్వాహకులకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డంపింగ్ యార్డు తొలగించాలని ప్రజాభవన్ లో... నేడు వినతిపత్రాన్ని సమర్పించనున్న పోరాటకమిటీ




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :జూలై–01 నుండి 20 వరకు పాదయాత్రాలు, మండలాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేసిన తీర్మానాలు.జ్యోతిరావు పూలే తెలంగాణ ముఖ్యమంత్రి జ్యోతిరావు పూలే కార్యాలయం లో 2026, జూన్–23, మంగళవారం రోజున జవహర్ నగర్ రాంకి చెత్త డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించడం జరుగుతుందని చైర్మన్ షేక్ షావలి తెలియజేశారు. జూన్–22, సోమవారం రోజు జేఏసీ చైర్మన్, ఇఫ్టూ షేక్ షావలి అధ్యక్షతన కమిటీ కో–కన్వీనర్స్, సభ్యుల సమావేశం జరిగింది. కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల ప్రజలకు మరియు చుట్టూ ఉన్న శామీర్ పేట, యాప్రాల్, కీసర, చీరాల, సాకేట్, రాంపల్లి, నాగరం, ఘట్ కేసర్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు డంపింగ్ యార్డు వలన ఎదురౌతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించిందని అన్నారు. అందులో బాగంగా మంగళవారం రోజు 23 న ప్రజా భవన్ లో వినతి పత్రం సమర్పణ, ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచెలా ప్రచార కార్యక్రమాల్లో బాగంగా జూలై–1 నుండి జవహర్ డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న మండలాల్లో రౌండ్ టేబుల్ శమావేశాలు, జూలై–10 నుండి 20 వరకు జవహర్ నగర్ జీహెచ్ఎంసీ లోని సుమారు 100 బస్తీలలో ప్రజలను చైతన్య పరిచే పాదయాత్రాలు నిర్వహించి, భవిష్యత్ ప్రజా పోరాట కార్యక్రమాల్లో బాగస్వాములను చేయడానికి పూనుకొందని అన్నారు. కమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతల సూచనల మేరకు కొద్ది మార్పు, చేర్పులతో సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈపై సమావేశంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటి కమిటిలోని మాజీ కార్పొరేట్ ప్రజా ప్రతినిధులు గొడుగు వేణు, సుబ్రమణ్యం, కమిటీ కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు, కమిటీ గౌరవ సలహదారులు ఆర్. నర్సింహ్మా గౌడ్, కవి, రచయిత ఎస్.కె.మీరా, కమిటి కో కన్వీనర్స్ బీఎస్పీ బిర్రు యాకస్వామి, సిపిఐ తోటపల్లి శంకర్, టియుసిఐ వీ.ప్రవీణ్, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, సిఎంఎస్ జయక్క, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత మరియు కమిటీ సభ్యులు పిడిఎం జి.చంద్రమౌళి, అరుణోదయ ఇనుప సురేష్, బి.ఎన్.ఆర్.కె.ఎస్. జీహెచ్ఎంసీ సూర వెంకటయ్య, పిఓడబ్ల్యూ జయసుధ, స్వరూప, లక్ష్మీ, భహుజన రక్షణ సమితి(బీఆర్ఎస్) మహ్మద్ జావేద్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ టి.కాలేషా, అబ్బూ, ఆమ్ ఆద్మీపార్టీ మోఇన్, సి.హెచ్. మాదవరెడ్డి, కవి మేడశీను, ఎన్జీవో సేవా సంస్థ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం ఖమ్మం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30 న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా వరిశీలించారు. అనంతరం జగనాధపురం ప్రాధమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఫణిగిరి సమగ్రాభివృద్ధికి రూ.5 కోట్లు




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:ఫణిగిరి, గాజుల బండ బౌద్ధ కట్టడాల పరిరక్షణ పనులకు మంత్రి జూపల్లి శంకుస్థాపన తెలంగాణలోని ప్రాచీన బౌద్ధ వారసత్వ సంపద పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, క్రీడా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఫణిగిరి, గాజులబండ బౌద్ధా క్షేత్రాల్లో పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ జెన్‌కో (వైటీపీఎస్) సీఎస్ఆర్ నిధులతో ఫణిగిరి బౌద్ధ కట్టడాల పరిరక్షణకు రూ.1.60 కోట్లు, గాజులబండ కట్టడాల సంరక్షణకు రూ.23 లక్షలు నిధులు మంజూరు చేశారు. ముందుగా మంత్రి ఫణిగిరిలో పురావస్తు శాఖ వారి తవ్వకాలలో లభించిన బౌద్ధ కళాఖండాల అవశేషాలకు సంబంధించిన మ్యూజియంని సందర్శించి ఆసక్తిగా తిలకించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఫణిగిరి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన బౌద్ధ వారసత్వ కేంద్రాల్లో ఒకటని పేర్కొన్నారు. బౌద్ధల యొక్క ధర్మం, శాంతి, అహింస, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిందని, బుద్ధుడు 29 సంవత్సరాల వయస్సులో రాజ సౌఖ్యాలు వదిలేసి దేశసంచారం చేస్తూ ప్రజలకు జ్ఞానోపదేశాలు చేశారని, మన కోరికలను అదుపులో ఉంచుకుంటే మనసు ప్రశాంతతగా ఉంటుందని, నేను, నాది అనే వాటిని వదిలివేసి మనం, మనది అనుకున్నప్పుడు బాధలు ఉండవని మన ఆలోచన విధానాలే మన కోరికలకు మూలమని బోధించిన బుద్ధుని బోధనలు మరువ వద్దని అన్నారు. ప్రజలు కూడా లేనిపోని ఆడంబరాలకు పోయి ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోవద్దని మంత్రి అన్నారు. చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక, పురావస్తు, వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బౌద్ధ పర్యాటక పటంలో తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తామని ఫణిగిరి, గాజులబండ వంటి బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి ద్వారా తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. తవ్వకాలలో వెలుగులోకి వచ్చిన శిల్పాలు, శాసనాలు, నాణేలు తెలంగాణ చరిత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ఇది బుద్ధుడు నడయాడిన పవిత్ర నేలని, దీనిని ఇంకా అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనందరి మీద ఉన్నదని ప్రభుత్వం నుండి ఇంకా నిధులు మంజూరు చేసి మెయిన్ రోడ్డు నుండి ఫణిగిరి గుట్ట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరగా, ఎమ్మెల్యే విజ్ఞప్తి పై వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఫణిగిరి బౌద్ధ క్షేత్ర సమగ్ర అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ప్రధాన రహదారి నుంచి క్షేత్రానికి చేరుకునే డబుల్ రోడ్డు నిర్మాణం, కొండపైకి వెళ్లే మెట్లదారి నిర్మాణం, టాయిలెట్స్, పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల మెరుగుదల చేపట్టనున్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఫణిగిరి చరిత్ర ఎంతో గొప్పదని, అలాంటి చరిత్రను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఇలాంటి బౌద్ధ కట్టడాలు మన జిల్లాలో ఉండటం మన జిల్లాకు గర్వకారణం అని భవిష్యత్తులో సూర్యాపేట జిల్లాను పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఫణిగిరి క్షేత్రం దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, డిప్యూటీ డైరెక్టర్లు పగడం నాగరాజు, నర్సింగ్ నాయక్, ఓఎస్డీ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగలక్ష్మి, మల్లు నాయక్, ఫణిగిరి, గాజులబండ గ్రామాల సర్పంచులు ఎర్ర సావిత్రి, వంగూరు దామోదర్ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధిత ఫిర్యాదు దారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

## ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలు






మన ప్రజాప్రతిని తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:వేంసూర్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపు మాపేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వేంసూర్ ఎస్సై కవిత అన్నారు. కల్లూరు ఏసీపీ ఆదేశాల మేరకు వేంసూర్ లోని ఆదర్శలపాడు జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణ, దేశ సేవ వైపు దృష్టి సారించాలని సూచించారు.యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షించి, ఆరోగ్యవంతమైన మరియు బాధ్యతాయుత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి పౌరుడు సైనికుడిగా మారాలి





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. యాంటీ డ్రగ్ సోల్జర్ (ఆంటీ డ్రగ్స్ షోల్జర్ ) నమోదు ప్రక్రియను, డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ.సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి, అందరూ భాగస్వామ్యం కావాలి.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు ఒక సైనికుడిగా నిలబడి పోరాడాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్ర మాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఈగల్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "యాంటీ డ్రగ్ సోల్జర్" (ఆంటీ డ్రగ్ షోల్జర్ ) పౌరుల నమోదు ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ప్రతి పౌరుడు, యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి, మరియు స్థానిక ఇన్స్పెక్టర్లతో కలిసి ఎస్పీ డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ గంజాయి లాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు. మన సమాజాన్ని, సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖతో ప్రజలు చేతులు కలపాలన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక, రవాణా నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని కోరారు. "సే నో టు డ్రగ్స్ – సే ఎస్ టు లైఫ్" ( సే నో టు డ్రగ్స్ సే ఎస్ టు లైఫ్ ) అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మత్తుకు దూరంగా ఉండి సంతోషకరమైన జీవితాన్ని గడుపుతూ, అందమైన కుటుంబాన్ని నిర్మించుకోవాలని ఎస్పీ సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు అలవాటు పడిన వారిని సంస్కరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని దీనికోసం జిల్లా వ్యాప్తంగా గంజాయి సంభంద కేసుల్లో ఉన్న యువకులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సత్ప్రవర్తన కోసం జిల్లా కేంద్రంలో పునరావత కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని. డ్రగ్స్ వినియోగము రవాణా కు సంబంధించిన సమాచారాన్ని 100, 112, 1908 లకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి,డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ఎస్సై యాకూబ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 22:చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలం లో పని చేసే అన్ని శాఖల,జిల్లా, మండల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు, మండలం అన్ని గ్రామాలలో డ్రైనేజీ, తాగునీరు సమస్యను , విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, చెరువులను కాపాడి అధునీకరించాలని, వివిధ సమస్యలపై సర్పంచ్ లు అడిగిన సమావేశంలో అధికారులు తడపడ్డారు,మాట్లాడారు, ముఖ్యంగా మండల విద్యాధికారి నీరజ ను,రెడ్డిపల్లి లో ఉన్న ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థుల సంఖ్యను అడుగగా తప్పులు చెప్పడంతో, మీకు మండలంలో ఉన్న పాఠశాలపై పూర్తి అవగాహన లేకుండా ఎలా ఉద్యోగం చేస్తున్నారని మండిపడ్డారు,అలాగే, విద్యుత్, ఆరోగ్యశాఖ మండల అధికారులు కూడా తిక మక సమాధానం చెప్పడంతో వారి పైన మండి పడి, ఇప్పటికైనా మీరు చేస్తున్న ఉద్యోగంపై పూర్తి అవగాహన కలిగి ఉద్యోగ ధర్మాన్ని కాపాడలన్నారు,, ఈ కార్యక్రమం లో జిల్లా వివిధ శాఖల అధికారులు,మండల అధికారులు,ఎస్ ఐ, చైతన్య కుమార్ రెడ్డి,సర్పంచ్ లు, పంచాయతీ సెక్రటరీ లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కొసమెరుపు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీఓ, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో వార్తలు సర్పంచ్ భార్యలతో పాటు, భర్తలు రావడం, వీటిని అధికారులు పట్టించుకోకపోవడం ఆసక్తి కరం.



# పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. విపరీతంగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలనీ,యూరియా యాప్ ను తొలగించాలని,మార్కెట్లో నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.సోమవారం రోజున తెలంగాణ రైతు సంఘం చేర్యాల మండల,పట్టణ కమిటీల సమావేశం బోడిగం నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఇందులో కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతులు ఏకమై పోరాడాలని గ్రామాల్లో రైతులను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నాగపురి కనకయ్య,పట్టణ కార్యదర్శి ఆముదాల నర్సిరెడ్డి,రైతు సంఘం పట్టణ,మండల కమిటీ సభ్యులు తుప్పతిరాజు,బియా సిద్దులు,నంగి మైసయ్య,కొంగరి చంద్ర మజుందార్,సూర్ణ తిరుపతి,కత్తుల నరసింహారెడ్డి,సూర్ణ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# SIR ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**-ఓటు హక్కు కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత**
**-రైతు వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతోంది**
**-ప్రతి ఇంటికీ వెళ్లి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి**
**-రైతుల పంటల ఎంపికపై ఆంక్షలు సరికావు**
**-గ్రామగ్రామాన కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై చర్చ జరగాలి**
**-ఓటర్ల జాబితా సవరణలో ప్రతి ఓటు రక్షణే లక్ష్యం**
**-కేసీఆర్ హయాంలో రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్**
**-బూత్ స్థాయి కమిటీలతో పార్టీని మరింత బలోపేతం చేస్తాం**
**-జనగామ ఎమ్మెల్యే,సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన »SIR» (సభ్యత్వ నమోదు శిక్షణ తరగతులు) కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జనగామ ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం,రాబోయే మున్సిపల్ ఎన్నికల వ్యూహం మరియు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అధ్యక్షతన జనగామ ఎమ్మెల్యే పల్లా పాయింట్స్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొత్తగా వచ్చిన »SIR» విధానం ద్వారా ఓట్లన్నింటినీ సరిచూస్తున్నారు.ఎవరి ఓటైనా తొలగించబడిందా,చని పోయిన వారి వివరాలు ఉన్నాయా,డబుల్ ఓట్లు ఉన్నాయా అనేది చెక్ చేస్తున్నారు.గ్రామంలో ఓటు లేకపోతే మనిషి బతికున్నా చనిపో యిన వారితో సమానంగా చూస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ దీూ1, దీూ2ల వెంటపడి ఓటు ఉండేలా చూసుకోవాలి.గత కేసీఆర్ ప్రభుత్వం రైతులు ఏ పంట పండించినా మొత్తం కొను గోలు చేసింది. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత దుర్మార్గం గా కేంద్ర ప్రభుత్వం ఏ పంటలు వేయమంటుందో,ఎంత కొనుగోలు చేయమంటుందో అంత మాత్రమే చేస్తామని చెబుతోంది.జనవరిలో కేవలం ఎనమిది రకాల సన్న వడ్లనే సాగు చేయాలని జీవో ఇచ్చి, బడ్జెట్ సమావేశాల్లో

